ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 3, ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# డిజిటల్ అరెస్టు చట్టంలో ఎక్కడా లేదు

## - సైబర్ మూసాలపై ప్రజలకు అవగాహన



**మేడ్చల్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** డిజిటల్ అరెస్టు, సైబర్ మోసాలపై మేడ్చల్ నేర విభాగం పోలీసులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. మేడ్చల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిజిటల్ అరెస్టు అనే పదం చట్ట పరిధిలో ఎక్కడ రాసిలేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసగాళ్లు భయభ్రాంతులకు గురి చేస్తే భయాందోళన చెందకుండా ఉండాలని సూచించారు. పోలీసు అధికారులు యూనిఫామ్ ధరించి డిజిటల్ అరెస్టులు చేయరని అలా చట్టంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తక్కువ ధర ఆశ చూపి వాహనాలు, మొబైల్ ఫోన్స్ అమ్ముతామని ముందే డబ్బులు అడిగితే డబ్బులు చెల్లించకూడదని, నేరుగా కొనుగోలు చేస్తేనే సైబర్ మోసం బారిన పడకుండా ఉంటారని చెప్పారు. పొరపాటున సైబర్ మోసానికి గురైతే 1930 నెంబర్కు కాల్ చేసే బాధితులు ఫిర్యాదు చేసుకోవాలని అన్నారు. సంబంధం లేని అవసరంలేని అప్లికేషన్లు మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేయకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శక్రులాల్, కానిస్టేబుళ్లు శ్యామ్ చౌహన్, పూజిత, అక్షర, రాజు పాల్గొన్నారు.



# ఏండ్ల చరిత్ర కలిగిన కోనేరు..

# ఇప్పుడిలా!

- అభిషేకానికి నోచుకోని పవిత్ర జలాలు
- అప్పటి నైపుణ్యంతో డైమండ్ కటింగ్ మెట్లు
- పునరుద్ధరించాలని భక్తుల కోరిక

మేడ్చల్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి): ఆధ్యాత్మికతకు నిలయమైన మేడ్చల్ రామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరు నేటికి ఆదరణకు నోచుకోక పిచ్చిమొక్కలు, నాచుతో నిండిపోయి దర్శనమిస్తోంది. ఒకప్పుడు స్వామివారి అభిషేకానికి పవిత్ర జలాలను అందించిన ఈ కోనేరు, ప్రస్తుతం చెత్తాచెదారానికి నిలయంగా మారడంపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థల పురాణం ప్రకారం ఈ కోనేరుకు అత్యంత విశిష్టత ఉందని భక్తులు చెబుతున్నారు. గతంలో ఆలయ అర్చకులు ఈ కోనేరు నుంచి జలాలను తీసుకువెళ్లి

# అంతర్జాతీయ వేదికపై ఆల్వాల్ యువతి




## - తెలుగు బిడ్డకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మద్దతు

అల్వాల్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) నగరంలోని అల్వాల్ పట్టణానికి చెందిన యువతి గన్నమనేని ప్రణతిరావు అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తోంది. గన్నమనేని రవీందర్ రావు, మంగా దంపతుల కుమార్తె అయిన ప్రణతిరావు, ప్రతిష్ఠాత్మకమైన మిస్ తెలుగు యూఎస్ఏ--2026 పోటీలలో ఫైనలిస్టుగా ఎంపిక కావడం అల్వాల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.తెలుగు సంస్కృతి,

# ఫార్మా రైతుల సమస్యల పరిష్కారం ఇంకెప్పుడూ

- ఎమ్మెల్యేను కలిసిన ఫార్మా భూ బాధిత రైతులు
- రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు
- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



# ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు హనుమాన్ ఆలయాల దర్శనం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలను దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం. ఎంత ఎదిగినా ఒదిగి



# ఉప్పల్ స్టేడియంలో టాటా ఐపీఎల్-2026

## - మ్యాచ్‌లకు పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు




**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో టాటాఐపీఎల్ 2026 ఏప్రిల్ 5 మే 22 తేదీలలో డే ఽ నైట్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో సుమారు 39 వేల సీటింగ్ సామర్థ్యం కలిగిన స్టేడియంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారుమ్యాచ్ ల నిర్వహణ సందర్భంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఉప్పల్ డిసిపి సురేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూమ్యాచ్‌ల నిర్వహణ కోసం అన్ని విభాగాలకు చెందిన సుమారు 2000 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేశామన్నారు అదనంగా 4 ఫైర్ ఇంజిన్లు సిద్ధంగా ఉంచారుస్టేడియం పరిసరాల్లో మొత్తం 430 సీసీ కెమెరాలు (ఇప్పటికే ఉన్నవి 330 సీసీ కెమెరాలను కొత్తగా ఏర్పాటు చేసినవి 100) ఏర్పాటు చేసి వాహన తనిఖీలు, పార్కింగ్ ప్రాంతాలు, రూట్లను కవర్ చేస్తున్నారువీటి పర్యవేక్షణ కోసం జాయింట్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రతి మ్యాచ్ రోజున యాంటీ సాబోటేజ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి బాంబ్ డిస్పోజల్ టీమ్స్ స్నిఫర్ డాగ్స్ సేవలను వినియోగిస్తున్నారు. ప్రతి సబ్ ఇన్‌స్పెక్టర్‌కు విహెచ్ఎఫ్ సెట్‌లు అందించి వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. గేట్ నం. 1ను కేవలం ప్లేయర్ల కోసం మాత్రమే కేటాయించారు. ప్రేక్షకులు తమ టికెట్ల ప్రకారం నిర్దేశిత గేట్ల ద్వారా మాత్రమే అనుమతిస్తారు మ్యాచ్ ప్రారంభానికి 3 గంటల ముందు నుంచే గేట్లు తెరుస్తారు. ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, నీటి బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మ్యాచ్‌బాక్స్‌లు, లైటర్లు, పదునైన వస్తువులు, బైనాక్యులర్లు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు, పరిమళ ద్రవ్యాలు, బ్యాగులు, కీచైన్లు, అగ్నిప్రమాదక పదార్థాలు, పెంపుడు జంతువులు, లేజర్ పాయింటర్లు, ఈర్ ప్యాడ్స్, బయటి ఆహారం స్టేడియంలోకి అనుమతి లేదు ఈవ్ టీజింగ్ నియంత్రణ కోసం ప్రత్యేక షీటీమ్స్ ఏర్పాటు చేశారు. బ్లాక్ టికెట్ల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక దళాలు గస్తీ కాస్తాయి విక్రేతలపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేశారు స్టేడియం పరిసరాల్లో వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను మాత్రమే వినియోగించాలనీ, ప్రధాన రహదారులపై పార్కింగ్ నిషేధమని అధికారులు తెలిపారు ప్రేక్షకులు ఆర్టీసీ బస్సులు, మెట్రో సేవలను వినియోగించాలని సూచించారు. ప్రేక్షకుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంబులెన్సుల సంఖ్యను 3 నుండి 5కు పెంచారుఎమర్జెన్సీ పరిస్థితులకు ప్రత్యేక కంటిజెంట్ టీమ్స్ సిద్ధంగా ఉంటాయి డిజిటల్ టికెటింగ్ విధానం ఏప్రిల్ 13 నుండి అమల్లోకి రానుంది. ఐపీఎల్ మ్యాచ్‌లు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# అంతర్జాతీయ వేదికపై ఆల్వాల్ యువతి

## - తెలుగు బిడ్డకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మద్దతు



**అల్వాల్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )** నగరంలోని అల్వాల్ పట్టణానికి చెందిన యువతి గన్నమనేని ప్రణతిరావు అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తోంది. గన్నమనేని రవీందర్ రావు, మంగా దంపతుల కుమార్తె అయిన ప్రణతిరావు, ప్రతిష్ఠాత్మకమైన మిస్ తెలుగు యూఎస్ఏ--2026 పోటీలలో ఫైనలిస్టుగా ఎంపిక కావడం అల్వాల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఫైనల్ దశకు చేరుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చిన్ననాటి నుంచే విద్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ చూపిన ప్రణతిరావు, తన కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో బుధవారం అల్వాల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు సులోచన ఆధ్వర్యంలో ప్రణతిరావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మిస్ యూఎస్ఏ--2026 ఫైనల్స్‌కు వెళ్లనున్న నేపథ్యంలో తనకు మద్దతు తెలపాలని ఎమ్మెల్యేను కోరుతూ విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రణతిరావును అభినందిస్తూ ఆమె సాధించిన విజయాన్ని కొనియాడారు. హైదరాబాద్ నగరానికి చెందిన తెలుగు యువతి అంతర్జాతీయ వేదికపై నిలవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఆమె విజయం ద్వారా తెలుగు సంస్కృతి, ప్రతిభ ప్రపంచానికి మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే ఏప్రిల్ 4న జరగనున్న ఫైనల్స్‌లో గన్నమనేని ప్రణతిరావుకు ప్రజలందరూ మద్దతు తెలుపుతూ ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ ఆమె విజయానికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగారావు, శారత, ప్రశాంతి తదితరులు పాల్గొని ప్రణతిరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజలు, స్నేహితులు కూడా ఆమె విజయాన్ని ఆకాంక్షిస్తూ మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం ప్రణతిరావు ఫైనల్ పోటీల కోసం సన్నాహాలు ముమ్మరం చేస్తూ, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తన ప్రతిభను ప్రదర్శించేందుకు సిద్ధమవుతోంది. అల్వాల్ నుంచి అంతర్జాతీయ వేదిక వరకు చేరిన ఆమె ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తెలుగు ప్రతిభకు ప్రపంచ వేదికపై మరింత గుర్తింపు తెచ్చే దిశగా ప్రణతిరావు అడుగులు వేస్తుండటంపై ప్రాంతీయ ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.




# బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** ప్రజలు అందరు కలిసి ఏకమై రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన ఒక గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల విప్లవ వీరుడు తెలంగాణ తొలి బహుజన వ్యవస్థాపకుడు, మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం అయ్యాడని అన్నారు. పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు, కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగద్రొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు, తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు, రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ డైరెక్టర్ ఎరుపుల మహేందర్, యువ నాయకుడు బతుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

## - బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గురువారం పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటితరం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్, నాయకులు చాకలి శ్రీను, మధుకర్, గణేష్, అశోక్, జయసింహ, నాగరాజు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేసిన విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వంటి పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్, ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీందర్రావు, రమేష్, నరహరి గౌడ్, మారుతి ప్రసాద్, అఖిల్, కళ్యాణ్, రాకేష్, జైహింద్, సోనాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు చల్లని మజ్జిగ, పానకం పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల్లో భక్తి భావనలను పెంపొందించాలి...

## పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** భగవంతునిపై భక్తిని, పెద్దలపట్ల గౌరవాన్ని చిన్నతనం నుంచి విద్యార్థుల్లో పెంపొందించుకోవాలని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బస్తీలోని శ్రీశ్రీశ్రీ వీరంజనేయ శివాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్. ఆర్. విద్యాభవన్ హై స్కూల్ విద్యార్థులు ఆలయ ఆవరణలో హనుమాన్ చాలిసాను పఠించి ఆలయ కమిటీ, బస్తి కమిటీ సభ్యుల ప్రశంసలు పొందారు. అనంతరం ఆలయ కమిటీ, బస్తి కమిటీ సభ్యులు ఆర్. ఆర్. విద్యాభవన్ పాఠశాల నిర్వాహకులు సుబ్రమణ్యం, సూర్యకుమారి లను శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మరావు, సలహాదారుడు అనంత రాములు, కన్వీనర్ కె. వెంకటేష్, అధ్యక్షుడు అడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుపతి రెడ్డి, కోశాధికారి పి. శంకర్ రెడ్డి, వెంకటేష్ చారి, శ్రీనివాసరావు, లక్ష్మి, సులోచన, రాణి, విజయలక్ష్మి, కవిత, సంతోషి, రోజా, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవం -- ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రాంతంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులకు, ప్రయాణీకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. తాను కూడా శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా అనేక సంవత్సరాలుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు సేవ అందిస్తున్నానని తెలిపారు. శ్రీగణేష్ ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకుని వైష్ణవి యాదవ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ చైర్మన్‌లు గౌరీ శంకర్, వెంకట్రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ ముదిరాజ్, నందికంటి రవి, బాబూరావు, శ్రీనాథ్, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయ 30వ వార్షికోత్సవం

### హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాలి

### బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి బాలాజీ నగర్ శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయం 30 వ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ చైర్మన్ గూడేపు కొండల్ రావు, గూడెపు నాగరాజు ఆహ్వానం మేరకు బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన అవశ్యకృత ఎంతైనా ఉందన్నారు. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, దైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## వాడ వాడల ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రుడైన బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** శ్రీరామ భక్త హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రతి ఆలయంలోనూ భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. బాలాజీ నగర్, రాజీవ్ గాంధీ నగర్ లో జరిగిన ఆంజనేయ స్వామివారి జయంతి కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులను అభినందించారు. కార్యదీక్షకు సేవా తత్పరతకు ఆంజనేయ స్వామి ప్రబల ఉదాహరణగా రమేష్ పేర్కొన్నారు. హనుమాన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాలు, గోవిందు, పుష్ప రెడ్డి, ప్రసన్నకుమార్, నాగరాజు, కృష్ణరాజు, సోను, నవీన్, నరసింహ, మహేందర్, ప్రశాంత్, నరేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలు

**. హనుమాన్ జయంతి సందర్భంగా**

**నిర్వహించిన శోభాయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు**

**. అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా తాడు బంది వీరాంజనేయస్వామి దేవాలయంతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలకు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తితో దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అలాగే పలు ప్రాంతాలలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలను ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయాలు విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి

### -రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల గల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ వీధిలో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు చెత్త తీసివేసే కార్యక్రమానికి ఆల్విన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, జవాన్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొని రామకృష్ణ వీధిలో రోడ్లు శుభ్రం చేయించారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయుటకు మున్సిపల్ అధికారులకు అందుబాటులో ఉండి కాలనీలో ఏ సమస్య ఉన్న క్షణాల్లో పరిష్కరించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, నాని, రమణ, బాబి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)** హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట హనుమాన్ టెంపుల్ వద్దనుండి నిర్వహించిన శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై భక్తులతో కలిసి పాదయాత్రలో ఆ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ హనుమంతుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గాజులరామారం లో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై ఆ ఆంజనేయస్వామి పూజలో పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకున్నారు... అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు హనుమాన్ ఆలయాల దర్శనం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలను దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు అసాధ్యమైన కార్యాలను సుసాధ్యం చేసే కార్యసాధకుడు. భయాలను పోగొట్టి ధైర్యాన్ని నింపే అభయాంజనేయుడు. ఆ వాయుపుత్రుని ఆశీస్సులతో ప్రజలందరికీ విజయం, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జై శ్రీరామ్..జైహనుమాన్ అంటూ భక్తి జ్వాలలు రగిలించిన హనుమాన్ భక్తులు

**- ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పవన్ పుత్రుడు, భక్తి, అతి బలవంతుడు, ధైర్యానికి ప్రతీక వీర హనుమాన్ జయంతి సందర్భంగా ఫతేనగర్ డివిజన్ అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక హనుమాన్ దేవాలయాలను సందర్శించి, అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో వేడుకల సందడి నెలకొనగా, వేద మంత్రాల నడుమ స్వామివారికి అర్చనలు, అభిషేకాలు జరిపించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు.

# నిలువుటద్దం ఎడిటర్ ఎడ్లపల్లి నాగరాజుకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- ఐ ఎన్ టి యు సీ అధ్యక్షుడు కర్క నాగరాజు**



**బాలానగర్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయుడు, నిలువుటద్దం పత్రిక స్థాపకుడు ఎడ్లపల్లి నాగరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్ టియుసి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కర్క నాగరాజు పాల్గొని వై. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ నిలువుటద్దం పత్రికను స్థాపించి కూకట్ పల్లి పత్రికా రంగంలో ఎడ్లపల్లి నాగరాజు ఓ కొత్త చరిత్రను సృష్టించారని కొనియాడారు. స్థానిక రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండి ప్రజల వాణిని వెలిబుచ్చిన పత్రికగా నిలువుటద్దం గుర్తింపు పొందిందని తెలిపారు. పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలు అమూల్య మైనవని, భౌతికంగా ఆయన మధ్య లేకపోయినా ఆయన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని భావోద్వేగంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సురేష్, జాయింట్ సెక్రెటరీలు వడ్డే నాగార్జున, పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎడ్లపల్లి నాగరాజు సేవలు పత్రికా ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

# శేరిలింగంపల్లి లో బీఆర్ఎస్ వైపు పెరుగుతున్న ప్రజా విశ్వాసం

**-బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్**





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** గోపీనగర్, సుదర్శన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ప్రజలు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం బీఆర్ఎస్ సీనియర్ నాయకలు భీమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నూతన సభ్యులకు మారబోయిన రవి యాదవ్, శ్రీరామ్ నగర్ డివిజన్ విజయ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి హృదయపూర్వక స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, అదే నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమైంది. స్థానిక ఎమ్మెల్యే ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తప్పించుకుంటున్నారు, ప్రజల కోసం కట్టుబడి పనిచేసే పార్టీగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉంది. అందుకే వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు,అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్లేష్ ముదిరాజ్,నవీన్ గౌడ్,రాజు గౌడ్,సురేష్, సుమన్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సత్యనారాయణ,రాజు చారి,సతీష్ గౌడ్, రజాక్,గణేష్ కుమార్,రవి,గౌతమ్, దిలీప్, ప్రశాంత్,రజనీకాంత్, అజయ్,నరేష్,సురేందర్, అజయ్ తదితరాలు పాల్గొన్నారు.

# రాజన్న టీమ్ ఆధ్వర్యంలో చెట్లు నాటిన డీసీ చాముండేశ్వరి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ఎల్లమ్మ బండ వాటర్ రిజర్వాయర్ వద్ద రాజన్న టీమ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి చెట్లు నాటడం జరిగింది. ప్రగతికి మెట్లు పచ్చని చెట్లు అని చెట్లను కాపాడుకోవడం వల్ల అవి మనల్ని మన ఆరోగ్యాన్ని పరిసరాలను కాపాడతాయని నాటిన చెట్లను తొలగించకుండా జాగ్రత్త పడాలని డిసి చాముండేశ్వరి అన్నారు. ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద అసాంఘిక కార్యకలాపాలు మరియు ఆకతాయిలు తరచూ స్థానికులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవి డిసి దృష్టికి తీసుకెళ్లగా అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు చేయబోతున్నామని రాజన్న టీమ్ వివరించడంతో చెట్లు నాటడం జరిగిందని స్థానిక సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న రాజన్న టీమ్ సభ్యుడు బుల్లెట్ రవిని డిసి ప్రశంసించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్, మల్లేష్,బాబు,రాజు, అరుణ్, ఉప్పల రాజు,హరీష్, శివ,లింగన్న, సుమన్ పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నైజాం పాలకులను ఎదిరించి ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు వారు చేసిన సేవలు మరువలేవని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్ మరియు ఎంవైజి సేవ సమితీ కుంచ సాయికిరణ్ గౌడ్ అలాగే ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నరేష్ గౌడ్ పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని పలు దేవాలయాలకు సందర్శించి ఆ హనుమంతుని కృప కటాక్షాలు ప్రజలకు ఉద్యోగులకు అధికారులకు కలగాలని ఆ బజరంగబలిని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... దేవుని కృపా కటాక్షం ఉద్యోగులకు కలగాలని కోరుకున్నాను. ఈ కార్యక్రమంలో టిజిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్యబోయిన కృష్ణ యాదవ్. దండిగం రవీందర్ యాదవ్. ఎండోమెంట్ ఉద్యోగ సంఘ నాయకుడు కృష్ణమాచారి. తెలంగాణ ఐటీ నిపుణులు వామన్. శ్రీనివాస్ నేత. శ్రీనివాస్ నాయుడు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుత్తా సత్యనారాయణ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రలో ఘనంగా పాల్గొన్న బీజేపీ నాయకులు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంరావుల శేషగిరికుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సాలసార్ హనుమాన్ టెంపుల్ నుండి ఐ.డి.పి.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన శోభయాత్ర లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వారితో పాటు రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి , మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి , నందనం దివాకర్ , బక్క శంకర్ రెడ్డి ఎమ్మెస్ వాసు , జె కె శేఖర్ యాదవ్ గరిగె శేఖర్ ,యువ నాయకులు రావుల పృథ్వి ,సాయి నాథ్ నేత , సౌరబ్ , భరత్ కుమార్ , మురళి కృష్ణ , మంజునాథ్ తదితర బిజెపి నాయకులు హిందు వాహిని కార్యకర్తలు హిందూ బంధువులు యువకులు పాల్గొన్నారు

# మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఎల్బీనగర్ లో ఘనంగా నిర్వహించినారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవన్న ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కుంచె సాయి కిరణ్ గౌడ్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ నరేష్ గౌడ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## "సిద్ధి వీరాంజనేయ స్వామి" సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్ పల్లి లోని సిద్ధి వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిద్ధి వీరాంజనేయ స్వామి కృపాకటాక్షాలతో మనం చేపట్టిన ప్రతీ పనిలో విజయం చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సగ్గిడి శ్రీ నివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ సత్యనారాయణ, భరత్, మల స్లేష్, సీనియర్ నాయకులు బాలరాజు యాదవ్, కృష్ణ యాదవ్, కొమురయ్య, వెంకట్రావు, నర్సింగ్ రావు, వెంకటేష్, శ్రీకాంత్, శ్రావణ్, శ్యామ్, ధారక్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో హర్ష రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు మజ్జిగ పంపిణీ




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మల్లారెడ్డి నగర్ లోని శ్రీ హర్ష ఇన్ఫ్రా మరియు హర్ష రియల్ ఎస్టేట్ ఎండీ శ్రీనివాసరావు (ఎర్ర శ్రీను) ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుక సందర్భంగా వారి ఆఫీసు నందు మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శేషగిరిరావు మహాదేవపురం జనరల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ రావడం జరిగింది ,వీరు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు . ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది. భక్తులు కోరిన కోరికలు నెరవేరుస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దైవం ఆంజ నేయస్వామి భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో టీవీ శ్రీనివాస్,పాలవలస రవికుమార్,ఎస్కె అనిల్, సాయన్న, మహేష్, సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బారావు,కస్తూరి బాలరాజు కమలాకర్, తెలంగాణ సాయి, ఎ, రామచంద్రారావు, విజయ్ రాంరెడ్డి ,డి, శ్రీనివాస్,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**- అంతటి శ్రీనివాస్ గౌడ్**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి నీ దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్ మరియు కుంచ సాయికిరణ్ గౌడ్ అలాగే హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ కంచర్ల కవిత మరియు నరేష్ గుప్తా ఉదయం నుండి హనుమాన్ ఆలయంలో భక్తులతో కిక్కిరిసిపోయి వేకువజాము నుంచి భక్తులు దీక్షపరలు ప్రత్యేక పూజలు అభిషేకలతో ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సకాలంలో పంటలు పండాలని కోరారు

# ఏండ్ల చరిత్ర కలిగిన కోనేరు.. ఇప్పుడిలా!

**- అభిషేకానికి నోచుకోని పవిత్ర జలాలు**
**- అప్పటి నైపుణ్యంతో డైమండ్ కటింగ్ మెట్లు**
**- పునరుద్ధరించాలని భక్తుల కోరిక**



**మేడ్చల్, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మికతకు నిలయమైన మేడ్చల్ రామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరు నేటికి ఆదరణకు నోచుకోక పిచ్చిమొక్కలు, నాచుతో నిండిపోయి దర్శనమిస్తోంది. ఒకప్పుడు స్వామివారి అభిషేకానికి పవిత్ర జలాలను అందించిన ఈ కోనేరు, ప్రస్తుతం చెత్తాచెదారానికి నిలయంగా మారడంపై భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థల పురాణం ప్రకారం ఈ కోనేరుకు అత్యంత విశిష్టత ఉందని భక్తులు చెబుతున్నారు. గతంలో ఆలయ అర్చకులు ఈ కోనేరు నుంచి జలాలను తీసుకువెళ్లి స్వామివారి అభిషేకం నిర్వహించేవారు. కానీ సరైన నిర్వహణ లేకపోవడంతో నీరు పూర్తిగా కలుషితమై దర్శనమిస్తోంది. పాకూరు పేరుకుపోవడంతో నీరు కంటికి కనిపించని స్థితికి చేరుకుంది. కోనేరు మెట్లు సైతం శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.



**డైమండ్ కటింగ్ మెట్ల అపురూప కట్టడం :**
చారిత్రక శైలిలో నిర్మించిన ఈ కోనేరుకు సంబంధించిన మెట్లు రాతి కట్టడం నాటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం. అయితే, కోనేరు చుట్టూ పిచ్చిమొక్కలు మొలవడం, వ్యర్థాలు పేరుకుపోవడంతో ఈ కట్టడం క్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. భక్తులు కోనేరు దరిదాపుల్లోకి వెళ్లడానికే భయపడే పరిస్థితి నెలకొంది.

**పునరుద్ధరించాలని భక్తుల డిమాండ్ :**
రామలింగేశ్వర గుట్ట అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాని అనుబంధంగా ఉన్న ఈ కోనేరును విస్మరించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం దక్షిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్ పరిధిలో ఉన్నందున ఎండోమెంట్ శాఖ అధికారులు, మంత్రి కొండా సురేఖ ఈ ఆలయాన్ని సందర్శించి కోనేటితోపాటు, ఆలయ అభివృద్ధికి సహకరించాలని భక్తులు కోరారు. వెంటనే కోనేరులోని చెత్తను తొలగించి, నీటిని శుద్ధి చేయాలని మేడ్చల్ పట్టణ ప్రజలు కోరుతున్నారు. శిథిలమవుతున్న మెట్లకు మరమ్మతులు చేపట్టి, భక్తులు దిగడానికి వీలుగా తీర్చిదిద్దాలని కోనేరు చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి, పర్యాటక ప్రాంతంగా మార్చాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

## ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు షేరింగ్‌తోనే చెక్: సిపి డాక్టర్ ఎం రమేష్

**- మాదాపూర్ పోలీసుల సర్వేలో ఆసక్తికర అంశాలు**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృధా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్ మరియు శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ–× హనుమంతరావు,మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్ఓ శ్రీధర్ కుమార్,ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు మరియు సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

**- గ్రామీణ ప్రజలకు వరంగా విజన్ సెంటర్..**
**- చైర్మన్ సమత వెంకట్ రెడ్డి పిలుపు**

**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చేవెళ్ల పట్టణంలో విజన్ సెంటర్ ప్రారంభమైంది. ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్, సేవ ఫౌండేషన్ సహకారంతో పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకటరెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామమన్నారు. కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకుని ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**పుష్పగిరి ఐ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ విశాల్ గోవింద్ హరి మాట్లాడుతూ..**
ఈ విజన్ సెంటర్ ద్వారా కంటి వ్యాధులపై అవగాహన పెంపొందించడంతో పాటు అవసరమైన చికిత్సలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా క్యాటరాక్ట్ (కంటి సుక్లాలు), మధుమేహం కారణంగా వచ్చే డయాబెటిక్ రెటినోపథీ వంటి వ్యాధులపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా గుర్తించబడిన రోగులకు హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన పేదలకు కంటి సుక్లాల శస్త్రచికిత్సను ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



ప్రాంత ప్రజలు ఈ సేవలను వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, చంద్రయ్య, ఏకలవ్య ఫౌండేషన్ సెక్రటరీ రామచంద్రమూర్తి, డైరెక్టర్ గోపాలకృష్ణ బగ్రే, ఆర్ఎస్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, విహెచ్పి నాయకులు చేగురి భోజీరెడ్డి, సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్ కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, సేవా సంస్థ ప్రతినిధులు ఆనంద్, రాజేష్, నాగరాజు, శ్రీధర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్‌లో రివర్ మొబిలిటీ 70వ షోరూమ్ ప్రారంభం

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కర్మన్ ఘాట్ లోని రివర్ మొబిలిటీ తన దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా 70వ షోరూమ్‌ను హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో ప్రారంభించింది. ఈ కొత్త షోరూమ్‌ను కొప్పల్లె మోటార్స్ డైరెక్టర్ నవీన్ చంద్ర కొప్పల్లె ప్రారంభించగా, రివర్ మొబిలిటీ డీలర్ డెవలప్మెంట్ హెడ్ కె.వి. దినేష్ అధికారికంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. నవీన్ చంద్ర కొప్పల్లె గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్ సెంట్రల్ ప్రాంతంలో రెండు చక్రాల వాహనాల డీలర్‌షిప్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇప్పుడు రివర్ మొబిలిటీతో భాగస్వామ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) రంగంలోకి ప్రవేశిస్తూ, సస్టైనబుల్ మొబిలిటీ దిశగా మరో ముందడుగు వేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నవీన్ చంద్ర కొప్పల్లె హైదరాబాద్ వినియోగదారులకు నూతన ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేసే అవకాశంపై ఆనందం వ్యక్తం చేశారు. రివర్ మొబిలిటీ డీలర్ డెవలప్మెంట్ హెడ్ కె.వి. దినేష్ భారతదేశవ్యాప్తంగా తమ విస్తరణను మరింత బలోపేతం చేస్తూ, ఉన్నత ప్రమాణాల జుఎ పరిష్కారాలను అందించాలనే లక్ష్యాన్ని వివరించారు. కర్మన్‌ఘాట్‌లోని ఈ కొత్త షోరూమ్‌లో వినియోగదారులకు రివర్ మొబిలిటీ ఉత్పత్తుల పూర్తి అనుభవం, విక్రయ మరియు సేవల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రారంభం రివర్ మొబిలిటీ



అభివృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది మరియు పర్యావరణ హిత రవాణా ప్రోత్సాహానికి సంస్థ కట్టుబాటును తెలియజేస్తుంది. రివర్ మొబిలిటీ గురించిరివర్ మొబిలిటీ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ, భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మరియు విశ్వసనీయ ఇ వి లను అందిస్తోంది. అని అన్నారు

# ఇంటింటికి సీపీఐకు చేయూతనివ్వండి

**- పోరాటాల బలోపేతానికి విరాళాలు అవసరం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల బలోపేతానికి ప్రజలు చేయూతనివ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు చేపట్టిన "ఇంటింటికి సీపీఐ" కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ మతోన్మాద, కార్పొరేట్ శక్తులపై రాజీలేని పోరాటం చేస్తున్న పార్టీ అని అన్నారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువజన వర్గాల హక్కుల కోసం ఎన్నో త్యాగాలతో పోరాటాలు సాగించిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది త్యాగాలతో గ్రామాలను విముక్తి చేసిన ఘనత సీపీఐదేనని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్మిక, రైతు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలో భూమిలేని పేదలకు ఇండ్ల పట్టాల కోసం సీపీఐ పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందించి పార్టీ పోరాటాలకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, నక్క జంగయ్య, ఆనంద్, నర్సింలు, బాబురావు, పెంటయ్య, యాదయ్య, లలిత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్‌లో మహారాజా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**- సాయిరాం గౌడ్ ఆధ్వర్యంలో నివాళులు..**

**దేవస్థాన సేవలను స్మరించిన నాయకులు**

**అల్వాల్, ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )** ఓల్డ్ అల్వాల్ ప్రాంతంలో మహారాజా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సాయిరాం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గౌడ్ సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, రాజకీయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహారాజా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వకారణమైన వీరుడని, ఆయన సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమానత్వం, ధైర్యం, నాయకత్వ లక్షణాలకు ప్రతీకగా నిలిచిన పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. అలాగే, దేవస్థాన అభివృద్ధికి పాపన్న గౌడ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆలయాల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆయన చూపిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా యువతలో చరిత్రపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గౌడ్‌ల సంఘ అధ్యక్షుడు సతయ్య గౌడ్, అంజయ్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్,



శరత్ కుమార్ గౌడ్, ఓంప్రకాశ్ గౌడ్, శివ గౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబు గౌడ్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, సిత్కన్ రెడ్డి, యాదగిరి, నాగేశ్వర్ రావు, రాజసింహా రెడ్డి, సంతోష్ రెడ్డి సహా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. మొత్తం మీద ఈ వర్ధంతి కార్యక్రమం భక్తి, గౌరవభావాలతో సాగి, స్థానికంగా విశేష స్పందన పొందింది.

# హనుమాన్ శోభాయాత్ర భారత ఐక్యతకు ప్రతీక: గూడవరమ్మ

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** హనుమాన్ శోభాయాత్ర భారత యువత ఐక్యతను చాటి చెప్పుతుంది కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుమ్ నగర్ లో హనుమాన్ శోభాయాత్రకు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశ సాంప్రదాయాలు సంస్కృతి చాలా గొప్పదని సర్వ మతాలు కులాలు వివిధ సంస్కృతులకు నిలయమని అన్నారు హనుమాన్ శోభాయాత్ర భారతదేశ ఐక్యతను చాటి చెబుతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజా పాలన రామరాజ్యం కొనసాగాలని అన్నారు ఈ శోభాయాత్రలో కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య గౌడ్ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ శివ మదన్ గౌడ్ దుర్గ ప్రసాదు రాజు గణేష్ లక్ష్మీ సులోచన తదితరులు పాల్గొని ఘనంగా మంగళారతులు ఇచ్చి స్వాగతం పలికారు



# హనుమాన్ జయంతి పర్వదినం ముందు ఆలయాల సందర్శనలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు... శాంతి, శ్రేయస్సు కోసం ఆశీర్వాదాల ప్రార్థన**



**అల్వాల్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి )** హనుమాన్ జయంతి సందర్భంగా భక్తి వాతావరణం నెలకొన్న వేళ, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పలు హనుమాన్ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి, మహేందర్, సాజిద్, రేణుక, హనుమంత్ తదితరులు ఆయనతో కలిసి పాల్గొని ఆంజనేయ స్వామివారి ఆశీర్వాదాలను కోరుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. భక్తులతో కలిసి స్వామివారికి పూజలు చేసి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ జయంతి ప్రతి ఒక్కరిలో ధైర్యం, భక్తి, సేవాభావాన్ని పెంపొందించే పర్వదినమని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించడానికి ఇలాంటి పండుగలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలందరూ హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కూడా స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మొత్తం మీద హనుమాన్ జయంతి పర్వదినం ముందు జరిగిన ఈ ఆలయ సందర్శన కార్యక్రమం భక్తి భావంతో, సాంప్రదాయబద్ధంగా కొనసాగి స్థానికంగా విశేష స్పందనను పొందింది.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించినారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ స్టేట్ సంఘం అధ్యక్షులు అంబాల మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నైజాం పాలకులను ఎదిరించి ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు ఈ కార్యక్రమములో అఖిల భారతీయ గౌడ సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ బీజేపీ నాయకులు సామ రంగా రెడ్డి . కొత్త రవీందర్ గౌడ్ మరియు పాపన్న గౌడ్ స్టేట్ సంఘం సభ్యులు పల్లె గణేష్ గౌడ్ వెంకట రమణ గౌడ్ సంతోష్ గౌడ్ కిషోర్ గౌడ్ లక్ష్మీ పతి గౌడ్ బతినీ శ్రీనివాస్ గౌడ్ ఎరుకల మల్లేష్ గౌడ్ గారు కాటన్ క్రాంతి గౌడ్ జంగీర్ బాబు గౌడ్ బొంగు వెంకటేష్ గౌడ్ కొండల్ గౌడ్ కారింగుల భిక్షమయ్య గౌడ్ కిరణ్ గౌడ్ ఆకుల అఖిల్ గౌడ్ రాజు బుస యాదగిరి అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ గారి కి ఘనంగా నివాళులు అర్పించ డం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు

# టీ స్టాల్ లో మద్యం అమ్మకాలు కేసు నమోదు




**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** హనుమాన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గురువారం వైన్స్ షాప్స్ మూసివేయబడ్డాయి. ఇట్టి ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంగిస్తూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోనగర్ లో షేక్ హసీనా భర్త. యూసఫ్, వయస్సు 50 సంవత్సరాలు, వృత్తి టీ స్టాల్ మరియు ఇంజాపూర్ లో నేనావత్ బుజ్జి, భర్త భాల్య, వయస్సు 47 సంవత్సరాలు, వృత్తి టీ స్టాల్, వీళ్లు వారి స్టాల్స్ దగ్గర లిక్కర్ అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది. మందు బాటిల్స్ మరియు బీర్లు మొత్తం అందాజ 8 లీటర్లు ఉన్నవి. వీరి ఇద్దరి పైన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## చేవెళ్లలో పూర్ణాహుతితో ముగిసిన హనుమాన్ దీక్ష



**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా చేపట్టిన హనుమత్ దీక్ష గురువారం పూర్ణాహుతితో ముగిసింది. పట్టణంలోని సాయిబాబా మందిర ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు నియమనిష్టలతో దీక్షను పూర్తి చేసి విరమణ క్రతువులు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు అమిత్ శెట్టి చేతుల మీదుగా హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. వేద మంత్రాల నడుమ కార్యక్రమం భక్తి భావంతో సాగింది. సమస్త ప్రజలకు శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని శ్రీరామచంద్రుడు, వీర హనుమంతుడిని ప్రార్థించినట్లు భక్తులు తెలిపారు. అనంతరం మాల విసర్జనకు సిద్ధమైన భక్తులు కర్ణాటకలోని కిష్కింధ అంజని పర్వతం, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాలకు వెళ్లాలని సంకల్పించారు. కార్యక్రమం అనంతరం అన్నప్రసాదాన్ని ఘనపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్, శ్రీపాల్, చంద్రశేఖర్, మహేందర్, గొంగుపల్లి శేఖర్, ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు

## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా భూమిరెడ్డి నవీన్ రెడ్డి నియామకం



శామీర్ పేట్, ఏప్రిల్ 02 ,(ప్రజాజ్యోతి) అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూమిరెడ్డి నవీన్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా గురువారం నియమి ంతులయ్యారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు క్రమశిక్షణతో ,నిబద్ధతో పని చేస్తూ,పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషిని, నాయకత్వ లక్షణాలను గుర్తించి,జిల్లా నాయకత్వం సిఫార్సుల మేరకు అధిష్టానం భూమిరెడ్డి నవీన్ రెడ్డిని జిల్లా కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలు,సూచనల మేరకు పార్టీ అప్పగించిన ప్రతీ బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## స్మశాన వాటిక వెళ్లే దారికి అడ్డుగా ప్రహరీ గోడ నిర్మాణం

### అక్రమ నిర్మాణాన్ని ఆపాలని తహసీల్దార్ కు వినతి పత్రం



**శామీర్ పేట్, ఏప్రిల్ 02,(ప్రజాజ్యోతి)** స్మశానవాటికలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీగోడ నిర్మాణాన్ని అడ్డుకోవాలని తహసీల్దార్ కు స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం పలువురు మాట్లాడుతూ శామీర్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 33, 37 గల స్మశానవాటికలో 30 సర్వే నంబర్ లోని కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ప్రహరీగోడ నిర్మాణం చేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రహరీ గోడ నిర్మాణంతో స్మశాన వాటికలోకి వెళ్లే దారి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్మశాన వాటికలో వడ్డెర, రజక, పద్మశాలి కులాలకు చెందిన దహన సంస్కరణలు జరుగుతాయని, స్మశాన వాటిక వెళ్లే దారిలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని అడ్డుకోవాలని తహసీల్దార్ ను కోరారు. తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో శామీర్ పేట్ మాజీ ఎంపీటీసీ డప్పు సాయి బాబా, గ్రామస్థులు వల్లపు బుచ్చి బాబు, గొలుసుల విష్ణు, జూపల్లి వేణు, శ్రీకాంత్, వల్లపు ఎల్లం, నల్లవల్లి సుధాకర్, జూపల్లి కృష్ణ, వల్లపు నర్సింహా, జూపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

## అక్కచెల్లెళ్లకు అన్న ఆసరాగా కల్యాణలక్ష్మి చెక్కు ప్రారంభం

**-సొంత డబ్బులతో 21,000 రూపాయల చెక్కు అందజేత**
**-21వ వార్డు కౌన్సిలర్ గౌర అనసూయ యాదగిరి సేవాభావం ప్రశంసనీయం**

**మొయినాబాద్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలోని 21వ వార్డులో అక్క చెల్లెళ్లకు అన్న ఆసరాగా నిలుస్తూ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 21వ వార్డు కౌన్సిలర్ గౌర అనసూయ యాదగిరి స్వయంగా సొంత నిధులతో ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా రూ. 21,000 విలువైన చెక్కును అందజేశారు. ఈ చెక్కును గొల్ల జంగయ్య, జానకి దంపతుల ఏకైక కుమార్తె వైష్ణవి వివాహ సందర్భంగా అందించడం జరిగింది. వైష్ణవి వివాహం మహేష్ యాదవ్‌తో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ గౌర అనసూయ యాదగిరి మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రజాప్రతినిధులు ఇలాగే



ముందుకు వచ్చి అవసరమైన వారికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతుల శివకుమార్ యాదవ్, అర్జున్ గౌడ్, పలువురు వార్డు నాయకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు,

## వేసవి దాహం తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం

**-మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం**
**-గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**మొయినాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించగా, గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు అధికంగా ఉండే పరిస్థితుల్లో ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి




సమస్యలు ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, కొండకల్ల అమృత ఎల్లయ్య, ఫారెస్ట్ అధికారులు, గ్రామ కార్యదర్శి శివశంకర్, జీపీఓ రాజేష్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, సిద్ధార్థ రెడ్డి, శ్రీశైలం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ముడిమ్యాల సర్పంచ్

**-ఆడబిడ్డలకు రూ.21 వేలు, మగ పిల్లలకు రూ.11 వేలు అందజేత**



**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ సర్పంచ్ గోడిచర్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోనె జంగా రెడ్డి ఆదర్శంగా నిలిచారు. తాను గెలిస్తే గ్రామంలో పుట్టే ఆడబిడ్డలకు రూ. 21 వేలు, మగపిల్లలకు రూ. 11 వేలు ఇస్తానని ప్రకటించిన ఆయన, గురువారం ఆ వాగ్దానాన్ని అమలు చేశారు. ఎంపీడీవో హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఐదుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడబిడ్డల తల్లిదండ్రులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ..ఎన్నికల్లో హామీలు ఇవ్వడం సర్వసాధారణమే అయినా వాటిని సొంత డబ్బులతో అమలు చేయడం గొప్ప విషయమని సర్పంచ్‌ను అభినందించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు కూడా క్లియర్ చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఏసీపీ కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి బాలబాలిక చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువుతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయమని అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పడాల ప్రభాకర్, గోనె శ్రీనివాస్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, పడాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంను సన్మానించిన బిజెపి నేతలు

**చేవెళ్ల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా ఎంపికైన శ్రీశైలాన్ని స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. బీజేపీ నాయకులు మల్లారి రమణ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి పాల్గొని శ్రీశైలానికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాకలి శీను, అశోక్, గణేశ్, మిట్టు, జయసింహా, మధుకర్, పురుషోత్తం, శ్రీకాంత్, భార్గవ్ రెడ్డి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడే కొందరికి మాత్రమే కాదు

**-మొయినాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు కరపత్రం విడుదల**

**- సామాజిక సమానత్వానికి అంబేద్కర్ ఆశయాలు మార్గదర్శకం**



**మొయినాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని, ఆయనను ఒక వర్గానికి లేదా కులానికి పరిమితం చేయడం సరికాదని మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు. గురువారం మొయినాబాద్ మండల మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ బేగరి రాజు, సజ్జన్ పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోడిజుట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే దేశం సమర్థంగా నడుస్తోందని తెలిపారు. అదే రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడిందని, తామంతా ప్రజాప్రతినిధులుగా ఎదగడానికి కారణమైందని అన్నారు. అంబేద్కర్‌ను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకుండా, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు రిజర్వేషన్లు అమలు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని కొనియాడారు. భారత రాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలను ప్రతింబిస్తోందని, ఇతర దేశాల రాజ్యాంగాలతో పోల్చితే అత్యుత్తమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చదువుల రామచందర్ మాట్లాడుతూ, అంబేద్కర్ చేసిన పోరాటం నేటి యువతకు ప్రేరణగా నిలవాలని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నయ్య యాదవ్, డాక్టర్ బొంపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యవతి తల్లి దీవెన పథకం ప్రారంభం

**-మొదటి చెక్కుగా ?41,000 అందజేత**

**-ఆడపిల్లల పెళ్లిళ్లకు అండగా సర్పంచ్ రాజు మాణిక్యం**



**మొయినాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ షాపురం రాజు మాణిక్యం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ప్రతి ఆడపిల్ల పెళ్లికి "పుణ్యవతి తల్లి దీవెన" పథకం కింద ?41,000 ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించిన ఆయన, ఆ హామీ అమలులో భాగంగా మొదటి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా క్రీ.శేషు మోర శ్రీశైలం, మోర అనసూయ దంపతుల కుమార్తె శ్రీవాణికి ?41,000 విలువైన చెక్కును సర్పంచ్ స్వయంగా అందజేశారు. గ్రామంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాణిక్యం మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన ప్రతి ఆడపిల్ల పెళ్లికి ఈ పథకం ద్వారా సహాయం అందిస్తానని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్తులు సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఫార్మారైతుల సమస్యల పరిష్కారం ఇంకెప్పుడూ

**-ఎమ్మెల్యేను కలిసిన ఫార్మా భూ బాధిత రైతులు**

**-రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు**

**-ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



**యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** అధికారులతో సమావేశం నిర్వహించి ఫార్మా భూ బాధిత రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నో పర్యాయాలు చెబుతున్న ఆచరణలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదని రైతులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి విన్నవించారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, రైతులు గురువారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం, ఇంకా అంతకన్నా ముందు మునిసిపల్ ఎన్నికల తర్వాత ఫార్మారైతుల సమస్యలు పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారని రైతులంతా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో దాదాపు 2,200 ఎకరాల్లో అనేక మంది రైతులు ఉన్నారని, భూములను నిషేధిత జాబితాలో ఉంచడంతో రైతు సంక్షేమ పథకాలు వర్తించక రైతులు నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇంకెన్నాళ్లు కాలయాపన చేస్తారని రైతులు తమ బాధను ఎమ్మెల్యే ముందు వెలిబుచ్చారు. భూములను సత్వరమే ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. రైతులకు తాను అండగా ఉంటానని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని చెప్పారు. సీఎం కార్యక్రమం అనంతరం కలెక్టర్ ను సంప్రదించి రైతులతో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే సమావేశం తేదీని తెలుపుతామని ఎమ్మెల్యే చెప్పారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి, తదితర రైతులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

# జైహనుమాన్ నామస్మరణంతో మారుమోగిన ఎల్బీనగర్

**జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** హనుమాన్ జయంతి సందర్భంగా జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో సౌత్ అండ్ పార్క్ నుండి మనసురాబాద్ సుష్మా పనామా మీదుగా బి ఎన్ రెడ్డి వరకు వేలాదిమంది తో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు జైహనుమాన్? నినాదాలతో మార్మోగుతోంది ఆలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీగా నిర్వహించినారు



# హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**-యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసత్కారం**



**అల్వాల్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి )** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కళ్యాణ మండపం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం హనుమాన్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి సేవాభావంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించడం తమ ఆనవాయితీగా కొనసాగుతున్నదని తెలిపారు. భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ రాజు, లక్ష్మణ్, భాస్కర్ స్థానిక నాయకులు, యువకులు, వాలంటీర్లు పాల్గొని ఏర్పాట్లలో సహకరించారు. కార్యక్రమం శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది.

# బాలానగర్ లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీ

**-ఆంజనేయుడిని నమ్మినవారికి విజయం వెన్నంటే ఉంటుంది**

**-హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ**



**బాలానగర్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ర్యాలీలో భాగంగా బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద జగద్గిరిగుట్ట హనుమాన్ ఆలయం హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ ఆధ్వర్యంలో వేలాది ద్విచక్ర వాహనాలతో ఆంజనేయ స్వామి విజయోత్సరాలిని ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి కూకట్ పల్లి జోన్ డిసిపి రితి రాజ్, ఏసీపీ నరేష్‌రెడ్డి, సిఐ నరసింహారాజులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ విజయోత్సవ ర్యాలీ బాలానగర్ రాజు కాలనీ, నవజీవన్ నగర్, ఫతే నగర్, బాలానగర్ ఎక్స్ రోడ్, ఐడీపీఎల్ కాలనీ, గాంధీనగర్ వరకు ఈ ర్యాలీని వేలాది ద్విచక్ర వాహనాలతో నిర్వహించారు. ర్యాలీలో జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, రాజ్‌కుమార్ సింగ్, విష్ణు బంగర్వాల్, డా. సందీప్ భాయ్, ప్రమోద్ శర్మ, ముఖేష్ సింగ్, అజయ్, సునీల్, బల్బీర్ వాలియా, మనోజ్ శర్మ, ప్రిన్స్, కమల్, వికాస్, ప్రవేశ్, లాలన్ భాయ్, సోను తదితరులు పాల్గొన్నారు.



## ఆటిజం చిన్నారుల కోసం దేశంలోనే తొలి కమ్యూనికేషన్ బోర్డు ప్రారంభం




**బంజారాహిల్స్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి) :** ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న చిన్నారుల కోసం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో కమ్యూనికేషన్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక బహిరంగ ప్రదేశంలో సమ్మిళిత సమాచార మార్పిడికి శ్రీకారం చుట్టారని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ, అవాజ్, మర్హమ్ రిజోనేటింగ్ రెసిలెన్స్ ఎన్జీఓ, సీడీసీ టాక్ అండ్ లెర్న్ మరియు కోరు కిడ్జ్ సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన ఈ చొరవ న్యూరోడైవర్జెంట్ పిల్లలకు క్రీడా స్థలాలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా వారిని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అవాజ్ డాట్ కామ్ అనే అగ్మెంటేటివ్ మరియు ఆల్టర్నేటివ్ కమ్యూనికేషన్ (ఏఏసీ) ప్లాట్‌ఫారమ్ నుండి సేకరించిన అత్యంత ముఖ్యమైన విజువల్ గుర్తులతో ఈ కమ్యూనికేషన్ బోర్డును రూపొందించారన్నారు. మాటల ద్వారా సంభాషించడంలో ఇబ్బంది పడే పిల్లలు ఆరుబయట ఆడుకునే సమయంలో తమ అవసరాలను, ఇష్టాలను మరియు భావోద్వేగాలను వ్యక్తపరచడానికి ఈ చిహ్నాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. డాక్టర్ ప్రతిమ గిరి, మర్హమ్ సంస్థకు చెందిన డాక్టర్ నబాత్ లఖానీ మరియు ప్రేరణ కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 2వ తేదీన ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్, జయేష్ రంజన్ మరియు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఈ కమ్యూనికేషన్ బోర్డును అధికారికంగా ప్రారంభించారు. ఈ పరికరాన్ని ఒక సామాజిక వాతావరణంలో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం క్లినికల్ మరియు విద్యాసంస్థలకే పరిమితం కాకుండా సమ్మిళిత పద్ధతులను సాధారణీకరించే దిశగా ఈ చొరవ ఒక ముఖ్యమైన అడుగు వేసిందన్నారు.

## అఖిల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

### మాలమహానాడు మండల కమిటీ సభ్యులు

### పోలీసు అధికారులకు వినతి అందజేత



**యాచారం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** మండలం మాల మహానాడు మండల కమిటీ సభ్యులు గురువారం ఏసిపి కార్యాలయంలో పోలీసు అధికారులను కలిసి వినతి అందజేశారు. నజ్దిక్ సింగారంలో మండల అఖిల గత నెల 24న ఉరివేసుకొని మృతి చెందిందని ఈ విషయమై గత నెల 25న యాచారం పోలీస్ స్టే ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారని వినతిలో విన్నవించారు. కాగా మండల అఖిల మృతి కారణమైన బెల్లి శంకర్ యాదవ్, పున్యమూర్తి రాజు యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని విన్నవించారు. తక్షణమే వారిని రిమాండ్కు తరలించి మృతి చెందిన అఖిల కుటుంబానికి చట్టరిత్య న్యాయం చేయాలని డియాండ్ చేశారు. కేసు నమోదు చేసి 7 రోజులు అయినా రిమాండుకు ఎందుకు తరలించలేదని ప్రశ్నించారు. వినతి అందజేసిన వారిలో పలువురు ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్త విద్యుత్ కార్యాలయాలలో సమ్మెసైరన్ మోగనుందా..?

- టివిఏఈ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమస్యలపై ధర్నాలు
- వంటవార్పు కార్యక్రమాలతో విన్నూత నిరసనలు
- ఈ నెల 7వ తేదీన చలో వరంగల్.....మహా ధర్నాకు సన్నాహాలు
- కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే సమ్మె తప్పదు
- విద్యుత్ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర నాయకుల మద్దతు

**బంజారాహిల్స్,ఏప్రిల్2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ విద్యుత్ రంగంలో విద్యుత్ కార్మికుల సమస్యలను , డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెసైరన్ మోగక తప్పదంటూ జేఏసీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇదే నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు గత కొన్ని రోజులుగా విద్యుత్ కార్యాలయాలలో కార్మికులు నిరసనలు , ధర్నాలు చేపడుతున్నారు. ఇదే కోవలో గురువారం బంజారాహిల్స్ సర్కిల్ కార్యాలయం ఎదుట విన్నూత నిరసనగా చేపట్టిన వంటావార్పు కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మీడియా ముఖంగా విద్యుత్ కార్మికులు తమ డిమాండ్ లను తెలిపారు. ఇందులో.. విద్యా అర్హత ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి, ఆర్టిసన్ లకు ఏపిఎస్ఈబి సర్వీస్ నియమాల ప్రకారం ( ప్రస్తుతం ఉన్న ఓఅండ్ఎం, సిబ్బంది ) సర్వీస్ నియమాలు అమలు చేయాలి, టిజిఎన్ పిడిసిఎల్ మరియు టిజిఎస్పిడిసిఎల్ లో అన్మాన్ సిబ్బంది ని ఆర్టిసన్ గా విలీనం చేసుకోవాలి, 4 విద్యుత్ సంస్థలో డిసెంబర్ 12వ తేదీ 2016 కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తూ ఇప్పటికీ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిసన్ గా గుర్తించాలి అంటూ పేర్కొన్నారు.

**- ఏప్రిల్ 7న చలో వరంగల్ :**

– ఈ సందర్భంగా పలువురు విద్యుత్ నాయకులు మీడియా ముఖంగా మాట్లాడుతూ



తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కొనసాగుతున్న నిరసనలు , ధర్నాలు ఉధృతం చేస్తూ తదుపరి కార్యచరణలో భాగంగా ఈ నెల 7వ తేదీన "చలో వరంగల్" కార్యక్రమాన్ని చేపడుతూ వరంగల్ లోని టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ భవనం ఎదుట చేపట్టనున్న మహా ధర్నాను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ విద్యుత్ కార్మికులకు పిలుపునిచ్చారు. అప్పటికీ సంబంధిత విద్యుత్ మేనేజ్మెంట్ ఉన్నత అధికారుల నుండి ఎలాంటి పిలుపు రాకపోతే విద్యుత్ కార్మికులందరు సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో బంజారాహిల్స్ సర్కిల్ జేఏసీ చైర్మన్ కాలే మహేష్, సర్కిల్ కన్వీనర్ దినేష్ గౌడ్, మరియు జేఏసీ నాయకులు నాగరత్నం, పుల్లయ్య, మరియు రాష్ట్ర జేఏసీ నాయకులు వివిధ ట్రేడ్ యూనియన్ సంఘాలకు చెందిన నాయకులతో పాటు 1535 రాష్ట్ర నాయకులు వజీర్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, 1104 యూనియన్ నాయకులు రమేష్, సంతోష్ గౌడ్.... టివిఈయూ హెచ్- 82 నాయకులు బాల్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకులు సత్యం, రమేష్...టిఆర్వికెఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని విద్యుత్ కార్మికుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతు తెలిపారు.

## సనత్ నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి కార్యక్రమాలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తలసాని



**సనత్ నగర్, ఏప్రిల్ 2( ప్రజాజ్యోతి ) :** సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో గురువారం నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. హనుమంతుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

**- అమీర్ పేట డివిజన్ :**

– అమీర్ పేట డివిజన్ లోని కుమ్మరి బస్తీలో గల పంచముఖి హనుమాన్ టెంపుల్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. అదేవిధంగా బుద్ధా నగర్ లో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హనుమంతుడికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం బిజెఆర్ నగర్ లో గల హనుమాన్ వ్యాయామశాల లో నిర్వహించిన వేడుకలలో పాల్గొని హనుమంతుడికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, శ్రీనివాస్ గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, తదితరులు ఉన్నారు.

**- సనత్ నగర్ డివిజన్ :**

– సనత్ నగర్ డివిజన్ లోని బికె గూడ పార్క్ వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. హనుమంతుడికి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, పీయూష్ గుప్తా, ఆకుల రాజు, శేఖర్, ప్రదీప్ గౌడ్, నారాయణ రాజు తదితరులు ఉన్నారు

## జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన మొయినాబాద్ మున్సిపాలిటీ

### హనుమాన్ జయంతి బైక్ ర్యాలీకి విశేష స్పందన
### ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయవాది మౌనిక సుంకర పాల్గొనడం
### కులాల కంటే ఐక్యత ముఖ్యమని పిలుపు
### ఒక్క కాలుతో ర్యాలీలో పాల్గొన్న వ్యక్తి ప్రత్యేక ఆకర్షణ

**మొయినాబాద్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. చిలుకూరు బాలాజీ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మొయినాబాద్ శివాలయం వరకు ఘనంగా సాగింది. పెద్ద సంఖ్యలో హిందూ బంధుమిత్రులు పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయవాది మరియు వక్త మౌనిక సుంకర మాట్లాడుతూ, ప్రపంచంలోని పలు దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా, భారతదేశంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. దేశంలో శాంతి, భద్రత నెలకొనడానికి బలమైన నాయకత్వం, సమర్థ పాలన అవసరమని పేర్కొన్నారు. అలాగే సమాజంలో కుల భేదాలను పక్కన పెట్టి అందరూ ఒక్కటిగా ఉరాలని ఆమె పిలుపునిచ్చారు. "కమ్మ, కాపు, రెడ్డి, కమ్మర అనే భేదాలు వద్దు, మనమంతా హిందువులమనే భావనతో కలిసికట్టుగా ముందుకు సాగాలి" అని ఆమె అన్నారు.



ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ర్యాలీలో పాల్గొన్న యువత జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ, జాతీయ జెండాలు, భజనలు, బ్యాండ్ బాజాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా సాగేందుకు నిర్వాహకులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ ర్యాలీలో ఒక్కకాలుతో పాల్గొన్న ఒక వ్యక్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన దృఢ సంకల్పంతో భక్తి భావాన్ని చాటుతూ అందరికీ ప్రేరణగా నిలిచారు. ఆయనను చూసి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్, 15 వ వార్డ్ కౌన్సిలర్ అప్పల సంధ్య సురేష్ యాదవ్ ,వివిధ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు,స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ ర్యాలీ



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వివేకానందనగర్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర ఉదయం 9గంటలకు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి వేలాది మంది యువతీ యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరింది. ఈ శోభా యాత్ర లో వి హెచ్ పి పెద్దలు మాట్లాడుతూ .వీర హనుమాన్ విజయ యాత్రకు ముఖ్య అతిథి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానందప్రభుజీ సాయిధామము పీఠధిపతి గారిని వేద బ్రాహ్మణులచే మంగళవాద్యములతో పూర్ణ కలశం తో దేవాలయకమిటీ స్వాగతించి పూజ నిర్వహించారు. బైక్ ర్యాలీ నీవుద్దేశించి స్వామి మాట్లాడుతూ ధర్మపరిరక్షణే బజరంగ్ దళ్ లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తంగా హిందూ సమాజాన్ని సంరక్షించాలనే ఏకైక లక్ష్యంతో ఆవిర్భావించిన సంస్థ అని హనుమాన్ శక్తికి ప్రతి రూపమని అందరు హనుమాన్ చాలీసా పాటించాలని అందువల్ల యువతలో ధైర్యం, శక్తి కలుగు తుందని తెలిపారు. వి హెచ్ పి నాయకులు మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ కోఠి మీదుగా సికింద్రాబాద్ తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం వరకు సాగుతుందని తెలియజేశారు. ఈ విజయయాత్ర లో వేలాదిగా యువత, మహిళలు పాల్గొని హిందు ఐక్యత, ధర్మ స్థాపనే లక్ష్యంగా నేను సైతం అంటూ ముందుకొచ్చి పాల్గొన్నారు .కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి బయలు దేరిన ఈ విజయయాత్రలో బజరంగ్ దళ్, హిందూ వాహిని కార్యకర్తలు భాద్యత వహిస్తూ పని చేశారు. ఈ బైక్ ర్యాలీ లో విశ్వహిందూ పరిషత్ కేంద్ర అధికార ప్రతినిధి డా. రావినూతల శశిధర్ వి హెచ్ పి కేంద్రీయ అధికారి, జిల్లా అధ్యక్షులు పురుషోత్తం , కళ్లెం రాజేందర్ రెడ్డి విభాగ్ కార్యదర్శి, బొడ్ల మల్లికార్జున్ సంస్కార శిక్షణ ప్రాంత ప్రముఖ్, యాదిరెడ్డి,ప్రముఖ హై కోర్టు న్యాయవాది కరుణాసాగర్,గుర్రం జైపాల్ రెడ్డి,సంజయ్ కుమార్ శర్మ సహా కార్యదర్శి,సద్ది సందీప్ రెడ్డి, దశరథ్, రమేష్ రెడ్డి చంపాపేట్ డివిజన్ బీజేపీ నాయకులు.. సుధాకర్,బజరంగ్ దళ్ సంయోజక్ సాయి ప్రసాద్, పలు ప్రజా సంఘాల నాయకులు,హిందూవాహిని, జిల్లా ప్రతినిధులు, పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు

# ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీ సేరి రాజేష్ రెడ్డి





**కొడంగల్ ఏప్రిల్ 02 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 18 వ వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గురువారం ఘనంగా వార్షికోత్సవ వేడుకల్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అత్యున్నత అర్హతలు మరియు అనుభవం గల అధ్యాపకులు, సరియైన మౌళిక వసతులు, ప్రయోగ శాలలు, గ్రంధాలయం ఉండటం వల్ల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గొప్ప అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ సిబ్బంది విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు చేస్తున్న కృషి పట్ల అయన సంతృప్తిని వ్యక్తం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్సహించడానికి క్యాష్ అవార్డ్స్ మరియు గోల్డ్ మెడల్స్ ఇవ్వడాన్ని కొనియాడారు. ప్రతి విద్యార్థికి లైబ్రరీ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు కళాశాల లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైబ్రరీల్లో చదివి ఘనత సాధించిన వ్యక్తులు ఎందరో ఉన్నారన్నారు. వికారాబాద్ జిల్లాలో లైబ్రరీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాల్ని నేరవేర్చాలన్నారు. కళాశాల లైబ్రరీ అభివృద్ధికి తమ వంతు సహాయం అందిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి కళాశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ 2008 లో కొద్దిమంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల దిన దిన ప్రవర్ధమానమై నేడు వికారాబాద్ జిల్లా లోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. గత సంవత్సరం బి. యస్సీ. యం. పి. సి. తెలుగు మీడియంను ప్రవేశ పెట్టామని, ఈ విద్యా సంవత్సరంలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్న బి. ఎస్సీ హెల్త్ కేర్ కోర్సును నూతనంగా ప్రవేశ పెడుతున్నామన్నారు. ఈ సంవత్సరం ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారని, ఒక విద్యార్థిని జిల్లా మొదటి బహుమతి సాధించిందని, 9 మంది విద్యార్థులు ఇ. పి టి. ఆర్. ఐ పోటీలలో గెలిచారని, 18 మంది విద్యార్థులు బి. ఎఫ్ ఎస్. ఐ స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందారని, 50 మంది విద్యార్థులు టాస్క్ శిక్షణ పూర్తి చేసారన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సౌజన్యంతో "ప్రాజెక్ట్ విక్టర్" పేరుతో జాబ్ మేళాను నిర్వహించామన్నారు. తమ విద్యార్థుల వార్షిక ఫలితాలు యూనివర్సిటీ సగటు ఫలితాలకన్నా ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. తమ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సుల్లో సీట్లు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు మరియు గోల్డ్ మెడల్స్ అందించారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి వారి తండ్రి గారైన బి. మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కటి 5 వేల రూపాయల 3 అవార్డులను అందించారు. బి. ఎ టాపర్ ఆర్. విజయ లక్ష్మి, బి. కామ్ టాపర్ ఎస్. కృష్ణ, బి. ఎస్సీ టాపర్ పి. ప్రమీల ఈ అవార్డులను అందుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం బోటనీ టాపర్ కు అందించిన 5 వేల రూపాయల మహమ్మది బేగం మెమోరియల్ అవార్డును యం. శివనీల, ఔట్ స్టాండింగ్ స్టూడెంట్ కు అందించిన 5 వేల రూపాయల మొహమ్మద్ సిద్దిక్ అహ్మద్ మెమోరియల్ అవార్డును టి. నవీన అందుకున్నారు. అంతేగాకుండా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, చెస్, క్రికెట్ వంటి వివిధ అటల పోటీలలో మరియు సాహితీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు మెడల్స్ అందించారు. అనంతరం విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్ శ్రీనివాస్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డా. వి. శ్రీధర్ కుమార్, డా. కె. రమేష్ బాబు, డా. ఇ. సోమ్లా, యం. హరిప్రియ, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎరుకలి వెంకటయ్య..

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని హన్మయ్యపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఎరుకలి వెంకటయ్య ముందుకు వచ్చి వారి కుటుంబ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చౌడాపూర్ ,హన్మయ్యపల్లి రెండు గ్రామాల ప్రజలు కలసి స్వామి వారి దేవస్థానం దగ్గర పందిరి వేసి మామిడి తోరణాలతో అలంకరించి పనిచేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ అమావాస్య రోజు ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ఉంటుంది. ఇక్కడ స్వామి వారు ఏంతో మహిమగలవారని చాలా మంది భక్తులు కూడా వస్తుంటారు. అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎక్కువ పాల్గొనాలని అన్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలసి పనిచేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. భక్తి, సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం ప్రజల్లో ఆనందాన్ని నింపింది. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను ప్రతీ అమావాస్య రోజు కొనసాగిస్థానానికి అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ప్రదీప్,ఉమాపతి రెడ్డి,కావాలి గోపాల్,వీరపూర్ జనార్దన్,మణికంఠ,పాపయ్య,నర్సింల ు,రాము,యాదయ్య,మహేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి పలికిన శేరిలింగంపల్లి మున్సిపల్ అధికారులు

### - సంతోషం వ్యక్తపరిచిన అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ కాలనీవాసులు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** అంజయ్య నగర్ మెయిన్ రోడ్డు నుండి సిద్దిక్ నగర్ మసీదు వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న డబ్బాలను చిన్నచిన్న వ్యాపార సముదాయాలను మున్సిపల్ అధికారులు తీసివేయడం జరిగింది. చాలా కాలంగా అంజయ్య నగర్ నుండి దారిలో ట్రాఫిక్ కష్టాలకు గురువారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న డబ్బాలను తీసివేయడం జరిగినది. రెండు రోజుల ముందుగా వ్యాపారస్తులందరికీ ముందస్తు విషయం తెలియజేసి ఈరోజు జెసిబి తో కూల్చడం జరిగినది. ట్రాఫిక్ కష్టాలకు ముగింపు పడిందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులకు గురైన అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ కాలనీవాసులు,మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం కూల్చివేతలతో ఆగకుండా ఈ రోడ్డును వెడల్పు పెంచి అభివృద్ధి చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## హిందువుగా జీవించు - హిందువునని గర్వించు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గం,కర్మన్ ఘట్ హనుమాన్ దేవాలయం నుండి తాడ్ బాండ్ హనుమాన్ దేవాలయం వరకు హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్రలో హయత్ నగర్,వీరన్న గుట్ట రామాలయం వద్ద డివిజన్ నాయకులు, వివిధ కాలనీల సభ్యులతో,కార్యకర్తలు మరియు హిందూ బంధువులందరితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వీరన్న గుట్ట హనుమాన్ దేవాలయంలో నిర్వహించుకొని కర్మన్ ఘాట్ వద్ద నుండి విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి , విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ సభ్యులు,బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్లు,రాష్ట్ర బీజేపీ నాయకులు మరియు వారితో పాటు కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్ వీరన్న గుట్ట కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు,డివిజన్ లోని వివిధ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు,కార్యకర్త సోదర సోదరీమణులు,హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని యాత్రను ఘన విజయవంతం చేశారు

## హనుమాన్ విజయోత్సవ యాత్రలో ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర వైభవంగా జరిగింది. బెజగం కేశవ్, చింతకింది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బాపునగర్ శ్రీ దశాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర గుల్మోహార్ పార్క్, తరానగర్, లింగంపల్లి, చందానగర్, గంగారాం మార్గాల మీదుగా హుడా కాలనీ హనుమాన్ దేవాలయం వరకు సాగింది. భక్తులు బ్యాండ్ మేళాలు,జై హనుమాన్--జై శ్రీరామ్ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ యాదవ్, రాజు యాదవ్, గోవర్ధన్ గౌడ్, వినయ్ కుమార్ గౌడ్, రవి యాదవ్,నవత రెడ్డి,నర్సింహ గౌడ్, రంగనాయకులు గౌడ్,పాండు గౌడ్, రాకేష్ దూబే. గోపాల్ యాదవ్,రాజు గుప్తా,దత్తు,సాయి కిరణ్ గౌడ్,సుమన్,అరవింద్ గౌడ్,హరి కృష్ణ చారి,సాయి ముదిరాజ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల యూరియా ధర్నా కేసు: కోర్టుకు హాజరైన మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు



**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** రైతుల యూరియా సమస్యపై గతంలో నిర్వహించిన ధర్నాకు సంబంధించిన కేసులో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, అలాగే బీఆర్ఎస్ నాయకులు గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల సమస్యలపై పోరాడినందుకు తమపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందని ఆరోపించారు. రైతుల కోసం చేసిన పోరాటానికి తాము భయపడబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రైతుల పక్షాన నిలబడి పోరాడిన నాయకులపై కేసులు పెట్టడం సరైన విధానం కాదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన విధంగా స్పందిస్తారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కోర్టుకు హాజరైన వారిలో మాజీ ఎంపిపి అరవింద్ రావు పంతులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాక్ రవికుమార్, నితిన్ తదితరులు వున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**దోమ ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి ) :** గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ భక్త రామాంజనేయ స్వామి కి వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్ ఇంద్రసేన్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి,రాఘవేందర్,సంపల్లి చెన్నయ్య,బ్యాగరి శ్రీనివాస్,ఎర్ర ఇస్సయ్య,సండి క్రిష్ణయ్య మరియు రిపోర్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్గేష్ పూర్ లో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు -భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ



**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి :**–తాండూరు మండలంలోని చెన్గేష్ పూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రోజు ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికీ అభిషేకం, పూజ కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు యాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్,సాయిరాం భజన భక్తులు,స్థానిక ఆంజనేయ స్వామి భజన మండలి సభ్యులు , గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో భజన కీర్తనలు పాడుతూ స్వామివారిని స్మరించుకుంటూ సాగిన ఈ యాత్రలో భాగంగా గ్రామంలోని భక్తులు నిండుకుండలో తెచ్చిన నీళ్లతో పల్లకి చుట్టూరా నీళ్లతో అభిషేకించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్లిన పల్లకి సేవయాత్ర స్థానిక హనుమాన్ దేవాలయం వరకు చేరుకుంది. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి భక్తులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఇసుక సరఫరా పూర్తిగా ఆన్‌లైన్ వైపు -- కలెక్టర్ ఆదేశాలు

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఇసుక సరఫరాను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సాండ్ కమిటీ సమావేశంలో ఆయన ఈ సూచనలు చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు. జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా అంశాలపై సమీక్షించిన కలెక్టర్, ప్రజలకు అవసరమైన ఇసుకను పారదర్శకంగా అందించాలంటే ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పనులకూ, సాధారణ ప్రజల అవసరాలకూ ఇసుకను ఆన్‌లైన్ ద్వారానే పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక రీచ్‌ల వద్ద నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరళమైన విధానంలో ఇసుక అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ మహమ్మద్, ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుకింగ్ విధానాన్ని పీపీటీ ద్వారా



వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఈఈ పీఆర్ ఉమేష్, ఏడీ మైనింగ్ సత్యనారాయణ, పెద్దేముల్, బషీరాబాద్, బొంరాస్‌పేట్, తాండూర్ మండలాల తహసీల్దార్లు, పంచాయతీ సెక్రటరీలు, డీఈలు, ఏఈలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే బీఎంఆర్

### - సీనియర్ నాయకుడు ఆరీఫ్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే



**యాలాల్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** మండలం పగిడ్యాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) పాల్గొని లబ్ధిదారులు కర్రె సత్యమ్మ, నర్సింలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం యాలాల్ మండలం ముద్దాయిపేట్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఆరీఫ్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీఎంఆర్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభకు మంచి స్పందన

### -గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
### -ఎల్మకన్న గ్రామ సర్పంచ్ నరేష్

**తాండూరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజు గ్రామంలో ప్రజా సమస్యలపై గ్రామ సభను స్థానిక సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం అని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు ప్రస్తుతం వేసవిలో ప్రజలకు మంచినీటి సమస్య ఇతర మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు



అనూష, అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ, జాతీయ ఉపాధి హామీ టిసి మధుసుదన్ రెడ్డి,స్థానిక వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి

### - రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి
### - తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి

**యాలాల ( ఏప్రిల్ 2 ) ప్రజా జ్యోతి** రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ నిధుల ద్వారా రూ. 9 లక్షల వ్యయంతో గురువారం మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామంలో రోడ్ల నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమయ్య మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో గ్రామసభ

## -99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02 : వికారాబాద్ జిల్లా** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా పరిగి నియోజకవర్గం లోని చౌడాపూర్ మండల్ కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు అధ్యక్షతన వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్, ఉపసర్పంచి ఎడ్ల రాములమ్మ,శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అవగాహన కల్పించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు 1) రైతు భరోసా 2)ఇందిరమ్మ ఇండ్లు 3)మహాలక్ష్మి (మహిళలకు ఫ్రీ బస్సు) 4)గృహజ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్) 5)తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పథకం. 6)కొత్త రేషన్ కార్డులు జారీ చేయూత పెన్షన్ల గురించి మరెన్నో ప్రభుత్వ పథకాల గురించి వార్డు ప్రజలకు అవగాహన చేయడం జరిగింది. అలాగే గ్రామంలో ఉన్నటువంటి కొత్తపల్లి నుండి కన్మన్ కాల్వ వరకు బీటీ రోడ్ గురించి చర్చించగా అలాగే గ్రామ పంచాయతీలో ముఖ్యంగా పోస్ట్ ఆఫీస్ కు ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని చర్చించడం జరిగింది.కొత్తపల్లి నుండి భగత్ సింగ్ తండా వరకు ఉన్న రోడ్డును మట్టి కొట్టించాలని చర్చించగా గ్రామంలో అన్ని కాలనీలకు సిసి రోడ్లను అలాగే అండర్ డ్రైనేజీ వీధిలైట్ల గురించి ఉపాధి హామీ పథకం గురించి ఆరోగ్య రంగంలో కూడా మెరుగైన వైద్యం కోసం మహిళలకు అవగాహన



కల్పించడం జరిగింది.ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక'పేరుతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకం ముఖ్య ఉద్దేశం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం,ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందించడం మరియు గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ నీరజ వీరసింహారెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు కర్నే అంజమ్మ,శశిధర్ రెడ్డి,వార్డు మెంబర్లు జోగు అలవేలు కృష్ణ,కటికే యాది లాల్ జంబుల మంజుల అనంతయ్య, పెంటమ్మ,పెంటల చెన్నయ్య,కావాలి కురుమూర్తి,ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని నాయక్,జంబల రాఘవేందర్,ఏఎన్ఎం పుష్ప,అంగన్వాడీ టీచర్ పుష్పలత,ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం

# యాలాల మండలంలో ఘనంగా ప్రారంభమైన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" గ్రామసభలు

-ఆరు గ్యారెంటీలపై ప్రజలు ప్రశ్నలు

-నిధులు లేకుండా ప్రగతి ఎలా...?

-గ్రామాలకు రూపాయి కేటాయించని ప్రభుత్వం

- త్రాగునీటి కరెంటు సమస్యలపై ప్రజలు రైతులు ఆందోళన

**యాలాల (ఏప్రిల్ 2): ప్రజా జ్యోతి**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా యాలాల మండల పరిధిలో జుంటుపల్లి అక్కంపల్లి బండమిదిపల్లి,తిమ్మాయిపల్లి దౌలాపూర్,గ్రామసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.గ్రామాల అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామసభల్లో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడిన అధికారులు వారి అభిప్రాయాలు,సూచనలు సేకరించారు. అయితే ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతూ హామీలు ఎప్పుడు అమల్లోకి వస్తాయో స్పష్టత కోరారు. వేసవిలో కరెంటు సమస్యలు, గ్రామాలకు నిధుల కొరతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు లేకుండా ప్రగతి ఎలా?" అంటూ అధికారులను నిలదీశారు. 99 రోజుల 'ప్రగతి ప్రణాళిక' పేరుతో ప్రచారాలు జరుగుతున్నా,గ్రామాలకు రూపాయి కేటాయించడం లేదని విమర్శలు వినిపించాయి. జనంలోకి వెళ్లేందుకు



ప్రజాప్రతినిధులు, అధికారులు జంకుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. గ్రామసభల్లో తాగునీరు, రహదారులు,డ్రైనేజీ, విద్యుత్,విద్య,వైద్య సదుపాయాలు,పింఛన్లు, గృహాల నిర్మాణం వంటి సమస్యలను ప్రజలు వివరించారు. అధికారులు సమస్యలను నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం జుంటుపల్లి సర్పంచ్ వాణిశ్రీ రమేష్ గౌడ్,అక్కంపల్లి సర్పంచ్ లక్ష్మిరాములు బండమీదిపల్లి సర్పంచ్ నరేష్ తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి దౌలాపూర్ సర్పంచ్ విజయ నిర్మల శ్రీనివాస్ యాదవ్,ఉప సర్పంచులు వార్డు సభ్యులు ప్రజాపాలన అధికారులు పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం"--గ్రామసభల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం



**మోమిన్పేట్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి, అమ్రాది కలాన్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంక్షేమ పథకాల అమలు గ్రామాలకేఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా గ్రామ సభలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని తెలిపారు. మహిళలకు, పేదలకు ప్రాధాన్యంమహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటివరకు వారు వేల కోట్ల రూపాయల ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకంలో ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్త పథకాల ప్రకటనఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని వెల్లడించారు. రుణమాఫీ, ఇళ్లు, ఉద్యోగాలురైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని తెలిపారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు వేగవంతంప్రాంతంలో రూ. 600 కోట్లతో రహదారులు నిర్మించామని, ప్రతి గ్రామంలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఎండాకాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ స్మశానవాటికకు రోడ్డు వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విలేజ్ ల్యాండ్ రీసర్వే ప్రారంభంఅమ్రాది కలాన్ గ్రామంలో విలేజ్ ల్యాండ్ రీసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన స్పీకర్, దాదాపు 90 ఏళ్ల తర్వాత ఆధునిక సాంకేతికతతో భూముల రీ సర్వే జరుగుతుందని తెలిపారు. భూ భారతి పోర్టల్లో అన్ని వివరాలు నమోదు చేసి, స్మార్ట్ఫోన్ ద్వారా భూమి వివరాలు చూడగలిగే విధంగా వ్యవస్థ ఉంటుందని చెప్పారు. ఈ సర్వేతో భూమి వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ సూచనలుజిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, రెండో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే బోర్లు వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, తహసీల్దార్ రవీందర్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజమల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచులు వరప్రసాద్ రెడ్డి, శంకరప్పతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని స్పీకర్ పిలుపునిచ్చారు.



# భద్రేశ్వర దేవాలయంలో అక్కమహాదేవి జయంతి వేడుకలు

-బసవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

-వైద్యురాలు అనూషను సన్మానించిన అక్కమహాదేవి మహిళా సభ్యులు




**తాండూరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి:-** తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయంలో వీరశైవ సమాజం అక్కమహాదేవి మహిళా కమిటీ, వీరశైవ యువదళ్ ఆధ్వర్యంలో అక్కమహా దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తాండూర్ పట్టణానికి చెందిన బసవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ అనూషవినోద్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో రోగులకు వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు ఎంతోమందికి ఉపయోగపడుతాయని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ కూడ సేవ భావంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్క మహాదేవి మహిళ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# మాచపరి బాలమ్మ మృతి బాధాకరం

## ఆమె కుటుంబానికి అండగా ఉంటాం

## వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్



**బంట్వారం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మాచపరి బాలమ్మ మృతి బాధాకరమని, స్థానిక సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ అన్నారు, గురువారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మాచపరి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆమె స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయన్ని అందించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి శివరాజ్ మాట్లాడుతూ,,, మాచపరి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాపన్న సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**-గ్రామ సర్పంచ్ శివయ్యకు మెమోరాండం సమర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుగ్గప్ప**



**యాలాల ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** మండలం మండలంలోని యాలాల గ్రామంలో విబిజి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామ సర్పంచ్ శివయ్యకు మెమోరాండం సమర్పించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు యు. బుగ్గప్ప ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఈ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. మెమోరాండంపై గ్రామ పంచాయతీ సభ్యులతో చర్చించి తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విబిజి. రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, గ్రామీణ పేదల జీవనోపాధికి తోడ్పడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (2005)ను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించడం, వలసలను అరికట్టడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఉపాధి హామీ చట్టం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆనంద్ రావు సర్పంచ్ శివయ్య అధికారులు ఉపాధి కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

**-బహుజన ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం**

**-కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్**



**చేవెళ్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బహుజన ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బహుజనులు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, పాపన్న చూపిన మార్గాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్, రామస్వామి, సుభాన్ గౌడ్, సుధాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, గొల్లపల్లి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన గౌడ సంఘ సభ్యులు

**-వి జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం --- ధైర్యానికి ప్రతీక, సమానత్వానికి చిహ్నం, ప్రజల కోసం పోరాడిన గొప్ప స్ఫూర్తి అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్ని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆ మహానీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పాపన్న గౌడ్ గారి జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది:పదవి కోసం కాదు... ప్రజల కోసం పోరాడాలి!మనం అందరం సంకల్పం చేద్దాం. ప్రజల అభివృద్ధి కోసం, సమానత్వం కోసం, న్యాయం కోసం నిరంతరం కృషి చేద్దాం. సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక వ్యక్తి, అన్యాయానికి ఎదురు నిలబడి రాజ్యాన్ని నిర్మించడం అంటే అది సాధారణ విషయం కాదు. అది ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక శ్రీ పాపన్న గౌడ్ గారు అదే చేసి చూపించారని, ఆయన పోరాటం కేవలం అధికారానికి కాదు అది సమానత్వానికి, న్యాయానికి, స్వాభిమానానికి చేసిన పోరాటం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రమణ మూర్తి, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, కావూరి ప్రసాద్, బలింగ్ గౌతమ్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, ఏకాంత్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, యాదగిరి గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వినయ్ కుమార్ పుట్టా, శ్రీనివాస్ గౌడ్, రవి కుమార్ గౌడ్, తాండ్ర రాంచందర్, రాములు గౌడ్, నర్సింహ గౌడ్, యాదయ్య గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరకట్న వేధింపులతో ఓ మహిళ మృతి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సిఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన ఇషిక యాదవ్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నీరజ్ బన్సల్ 2020 సంవత్సరంలో సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పరచుకుని పరస్పరం ప్రేమించుకున్నారు. అనంతరం పెద్దల సమక్షంలో 20-02-2026 తేదీన వివాహం చేసుకున్నారు. వివాహానంతరం దంపతులు మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్ ప్రాంతంలోని ఒక అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, ఇటీవల కాలంలో అదనపు కట్నం తీసుకురావాలని భర్త నీరజ్ బన్సల్ తన భార్య ఇషిక యాదవ్‌ను మానసికంగా వేధిస్తున్నాడని ప్రాథమికంగా తెలిసింది. ఈ వేధింపులను తట్టుకోలేక ఇషిక యాదవ్ తమ నివాసంలోని హాల్‌లో ఫ్యాన్‌కు చున్నీ సహాయంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బుధవారం ఉదయం సమయంలో భర్త గమనించి స్థానికుల సహాయంతో ఆమెను కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మియాపూర్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు.

## ఆడపిల్ల పెళ్లికి సర్పంచ్ వందన విజయ్ చేయూత

**--చెక్కురూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం**



**మోమిన్ పేట్ ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఇజ్రాచిట్టెంపల్లి గ్రామంలో సామాజిక బాధ్యతను చాటుతూ గ్రామ సర్పంచ్ వందన విజయ్ ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు. పల్లెగుట్ట తండాకు చెందిన మెగావత్ గోపీలాల్ కూతురు వివాహానికి హాజరైన సర్పంచ్, వారి కుటుంబానికి రూ. 5,000లను చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వందన విజయ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికైనా అవసరం వచ్చినప్పుడు తమ వంతు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లల పెళ్లిళ్లలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు తోడ్పాటు అందించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు. గ్రామంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని, అవసరమైన ప్రతి కుటుంబానికి సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సహాయానికి గాను మెగావత్ గోపీలాల్ కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా సర్పంచ్ చేసిన ఈ సేవను అభినందిస్తూ, ఇలాంటి చర్యలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**గ్రామ ప్రజల సంక్షేమం కోసం ముందుండే నాయకత్వం అవసరమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.**

## 18 వ వార్డులో వార్డు సభ... ప్రధాన సమస్యల పరిష్కారం పై చర్చ... దరఖాస్తుల స్వీకరణ



**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ లోని 18వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ కె. నరేష్ ఆధ్వర్యంలో గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలు, వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు, సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన తదితర అంశాల గురించి కాలనీవాసులతో చర్చించారు. అనంతరం పింఛన్, రేషన్ కార్డ్ తదితర పథకాలకు సంబంధించిన వివిధ దరఖాస్తులను మున్సిపల్ 18వ వార్డు ఇన్ చార్జి ఎస్. మహేందర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ముకుంద శేఖర్, నాయకులు చంద్రమోహన్, తేజ, నాగేష్, సాయి, మల్కయ్య, ఆసీఫ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర...

**జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించిన మహేష్ రెడ్డి**



**పరిగి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద భక్తి శ్రద్ధల మధ్య ప్రారంభమైన ఈ శోభాయాత్రకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ జయంతి వంటి పర్వదినాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, యువత ధర్మం, సంస్కృతి పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.